"రాజమ్మా!" అన్నాడు షావుకారు. వెంకయ్యా.

'బాబూ' అంది. వినయంగ రాజమ్మ.

"నలభయి నాలుగు రూపాయిలు బకాం పడ్డారు ఇంకా వెచ్చాలు అరువు ఇయ్యటం నావల్లకాదు." అన్నాడు. పద్దుపుస్తకం చూస్తూను.

"ఈసరి కివ్వు బాబూ. సాయింతరం కొంతలోకొంత చెల్లువేస్తాను. ఆడ బొట్టి వచ్చినాది. ఇంతపప్పు పరవాణ్ణం వండక పోతే బాగోదు."

"ఇంటి ఇల్లాలి లా మాట్లాడు తావు. మీ అవసరానికి అడ్డు పడతాను. నా అవసరం గడపమంటె పత్తిత్తు కబుర్లు చెబుతావు." అన్నాడు వెంకయ్య. వెంకయ్యకు అయిదుగురు పిల్లలున్నారు . ఈ మధ్యనే భార్య చని పోయింది. కాస్త కాస్త పెట్టు బడితో ఈ పేటలో కిరాణాకొట్టు పెట్టాడు. అల్లా అల్లా షావుకారు అయినాడు. దాకలి వాళ్ళకష్టపడే క్వారీ కూలీలు చిన్న చిన్న బంట్రోతు పనులు చేసుకునే వాళ్ళు వున్నారీ పేటలో. భార్య చనిపోయినాక ద్వితీయం చేసుకొమ్మని బంధు జనం సలహా ఇచ్చేరు. దానికి అతడు.

"అవసరానికి ఆడదే దొరకదా! పెళ్ళాం




అంటూ ఒక దానిని తెచ్చి నెత్తి నెక్కించు కోవటం ఎందుకు? ఇంటిలో పిల్లలున్నారు వండి వార్చటానికి మాఅప్ప వున్నది. అవసరం అయితే అయిదో పదో పారెయ్యటానికి డబ్బు చేతిలో తిరుగుతోంది!" అన్నాడు.

"సిగ్గుమాలిన చచ్చినోడు. ఆడి కొట్టుకి వెళ్ళకుండా మనకి జరగకపాయె. ఏం చేస్తాం!. అనుకున్నారు. కూలీ నాలీ జనం.

రాజమ్మకి పాలికేళ్ళు వుంటాయి. ఈ మధ్యనే ఒక కూతురు పుట్టింది. మూడో యేడు వచ్చింది. చుక్కలా వుంటుందని 'చుక్కమ్మ' అనేపిలుస్తారుదానిని. రాజమ్మ కొట్టుకి వెళ్ళినప్పుడల్లా.

"ఇంద ఈ చాకిలెట్టు. నీ పిల్ల ముందు పట్టి కెళ్ళు. అంటూ ఒకటో రెండో నిమ్మ తొనలో. చక్కెర కేళి బిళ్ళలో ఇస్తావు

# సిద్ధి

పి.వి.యస్. అచ్యుతవల్లి

టాడు వెంకయ్య.

"పిల్లలుగలోడ్ని. ఆళ్ళ అచ్చి ముచ్చట తీర్చటం సబబు నాకయితే చా తనవుతుంది. సిద్దయ్య గాడికేటి తెలుస్తాది? గొడ్డోం గొడ్డోయి ఒక పిల్లని కనే సరికే ఆ ప్రాణం ఒంటూపిరి దయింది. వున్నంతలో నా పిల్లల్తో సరిస మానంగా చూసుకుంటాను నీ పెద్ద లెంచేరబోరు. నాకేసి ఒక చూపు చూడు. నువ్వేమన్నా ఆడ్నికట్టుకున్నా పెళ్ళా నివా. గిరిగీసుకుని సీత మ్మోరిలా కూర్చో వటానికి. అంటూ హిత బోధ చేస్తూవుం టాడు. ఆ వాడకట్టు వాళ్ళల్లో తిండి తిప్పల వేళ పట్టున అమరినా అమరక పోయినా కంటికి జబురుగా అను తుంది, రాజమ్మ పద్నాలుగేళ్ళనయప్పు లోనే గొల్లచెంచ య్యతో లేచి వచ్చింది. నాలుగేళ్ళు ఏ లం కున్నదైతే ఏలుతుని పూసలు అమ్ముకునే రత్త మ్మని వెంటేసుకునిఎటో వెళ్ళి పోయాడు. సిద్దయ్య క్వారీకంట్రాక్టరు ఇంట్లో పని చేస్తాడు నల్లగా పొడుగ్గా ఈ చలాగ వుం టాడు. పెళ్ళి చేసుకుందా మంటే రొండు తులాల బంగారం. పాతిక తులాలవెండి పె ట్టాలి అని షరతులు పెడ్డేవాళ్ళు ఆడపిల్ల తండ్రులు. పెళ్ళి చేసుకోవాలి. తన గుడి సెలో ఆసరాగా తిరగాలి. వండి పెట్టాలి. ఆనక పిల్లల్ని కనాలి, ఏటన్నిటికీ డబ్బుకు డెయ్యాలి. అదే చాతకాలేదు సిద్దయ్యకి. నలభయి ఏళ్ళువస్తున్నా ఒంటి నిట్టాడులా మిగిలి పోయాడు, రాజమ్మని కలిసాడు. మాటా మంతీ కలిపాడు.

రాజమ్మ ఎక్కువ ఆలోచించలేదు. గూడు లేని పిట్టతాను. ఇంతకూడూ నీడా ఇస్తానంటున్నాడు. చాల్నా. అను కుంది. సిద్దయ్య రాజమ్మలు తమకు తాము భార్యా భర్తలం మనుకున్నా తేవొచ్చిన మనషి అనే చులకన ఆ వాడకట్టు మగవాళ్ళకి పోలేదు. సిద్దయ్య వున్నా లేకపోయినా రాజమ్మతో పరాచికాలు ఆడటానికి సంకోచించరు తాగి వచ్చి. ఇంట్లో దూరి నానాకంగాళీ పనులు చేస్తూనే వుంటారు. వాళ్ళనించి తననితను రక్షించు కోవటం యమయాతన అయ్యింది రాజమ్మకి.

యీళ్ళ బాధ పడ లేకుండా వున్నాన. వేరేపేటలో మకాంచూడు అంటుంది. సిద్ద య్యతో.

"ఎక్కడయినా ఇలాంటి మనుష లేనే. ఇంత కంటె తక్కువ అద్దె డబ్బులికి ఇల్లు దొరకదు. పదేను రూపాయి లిచ్చుకునే సరికే ప్రాణం కట కటలాడి పోతుంది. ఎల్లాగో అల్లాగ ఓర్చుకుని పోవాలి! అనే వాడు సిద్దయ్య. కంట్రాక్టర్ నరసయ్య రెండు వందల రూపాయిలు ఇస్తాడు నెలకి సంక్రాంతికి రెండు జతల పంచెలు కొత్తవి కొని ఇస్తాడు. ఇన్ని రోజులూ. ఆ ఆదాయంతో బాగానే గడుపుకుని వొచ్చేరు. చుక్క పుట్టినాక ఖర్చులు పెరిగాయి. పూలు అమ్మి వస్తే చాల్ను, పూలు పూలు అంటూ ఏడుస్తుంది. పది పైసలు పెట్టి పూలు కొనాల్సిందే! సిద్దయ్య ఇంటికి రాగానే నాన్న నాన్న! అంటూ చంక నెక్కేస్తుంది ఎక్కడికో అక్కడికి తీసుకు వెళ్ళి పది పైసలో పావలాయో పెట్టి ఏదో ఒక పండో ఫలహారమొ కొనాల్సిందే. ఇల్లాంటి చిల్లర మల్లర ఖర్చులు ఎక్కువ అయినాయి. అయినా సిద్దయ్య మనసుకి బాధ అనిపించదు. తనుజీవితాన్ని పరి పూర్ణంగా అనుభవించిన అనుభూతి కలుగ తుంది అతనికి.

నరసయ్య ఏ మన్నా బజారు పనులు చెబ్తూంటాడు. అన్ని సరుకులు తెస్తాడు చిల్లర ఇస్తూనే.

నాకో రూ పాయిప్పించండి అంటాడు నసుగుతూ.

"దేనికిరా!" అంటాడాయన ముసి ముసి నవ్వులు నవ్వుతూ.

పిల్లదానికి,.. నరసయ్యకి జాలికలుగు తుంది ఆ సమయంలో. నాలుగు వందల రూపాయిలు వెచ్చాలు కొనేచోట ఒక్క రూపాయి మిగిలించు కోవచ్చును. అల్లాంటి లేకి తనం సిద్దయ్యకి లేదని నరసయ్యకి తెలుసును. అతని మంచి తనం ఓపిక, నర సయ్యకి తెలుసును. నమ్మక మయిన మనిషి సిద్దయ్య. వెలితి మనసు చూపించడు. అను కుంటాడు నరసయ్య లేదనకుండారూపాయి ఇచ్చేస్తాడు! నేనూ కూలిపనులకి వెళ్తాను. పిల్లది ఎదిగొచ్చే సరికి అయిదో పదో కూడెయ్యాల. ఎన్నాళ్ళని కూర్చుని తినమం టావు! అంది రాజమ్మ ఒక సారి.


"వద్దొద్దు మేస్త్రీలుళ్ళ పరాసికాలు నువ్వు పడలేవు. అన్నాడు.

ఎందు కట్టా దానిని కూచోబెట్టి గంగి రెద్దుకి మల్లె తిన బెడతావు? జనంలో తిరగ నీయి. దాని సంసారం సాగు మానం దానికి తెలీదా? నాలుగు రాళ్ళు సంపాయిచ్చు కునే వయిసిదే! అంది సిద్దయ్య, అక్క ఎల్లా రమ్మ. సిద్దయ్యకి రాజమ్మ అలగా జనంలా కూలికి నాలికీ వెళ్ళటం ఇష్టం వుండదు. తను ఒక కంట్రాక్టరు దగ్గిర ఉద్యోగం చేస్తున్నాడు. చిన్నదో పెద్దదో! తన భార్యని తనే పోషించాలి. లేక పోతే తనే ఇంకేదయిన కష్టపడతాడు. కానీ రాజమ్మని మటుకు కూలి మనిషిని చేయడు షావుకారు వెంకయ్య. నరసయ్యతో అంటూంటాడు.

"నీ అండ చూసుకునే ఆ సిద్దయ్యగాడు దరిజాలు వెలగపెడ్తున్నాడు. ఆడి పెళ్ళాం ఆ వాడకట్టుకి మహారాణి కిరీటం పెట్టు కున్నట్టు వుంటుంది ఎక్కడా చేతికి అం దదు."

"నోరువాయి లేనోడు. ఆడికి దరిజా లేమిటికి తెలుస్త యిలే" అంటాడునరసయ్య.

సిద్దయ్యకి రాజమ్మంటె చుక్క పుట్టి నప్పట్నించే మరీ మమకారం ఎక్కువ యింది. చిన్నప్పుడు లేచివచ్చి ఒకడితో నాలుగేళ్ళు సంసారం సాగించిందన్న చిన్న చూపు ఉండేది కాదు తనకి రాజమ్మకి మొదటిసారి పెళ్ళి అయినట్టు తామిద్దరి మధ్య ఎన్నెన్నో జన్మల బంధం వున్నట్లూ అన్పిం చేది, ఈ ఆదాయంతో తను, భార్య, పిల్ల రెండు పూటలు గెంజి త్రాగటం కూడా కుదరటంలేదు. ఎల్లాగ అని తర్కించుకునే వాడు. నరసయ్యగారి వద్ద కొలువు మానేసి కూలిపనులకి వెళ్తే రోజుకి పదిహేను ఇర వయిరూపాయలు సంపాదించుకోవచ్చును.



కాని రోజుకూలి దొరుకుతుందన్న హా ఏమిటి? నరసయ్య మంచివాడు. అడగక డానే పదీ పరకా సర్దుతూ వుంటాడు. ఇం జీతం పెంచమనటం భావ్యంకాదు. తన తనే మల్లగుల్లాలు పడుతూ వుండేవాడ నరసయ్య కూతురు అమెరికానించి వచ్చింది. ఆ అమ్మాయికి చిన్నపిల్ల వుంది. మూ ళ్ళుంటాయి. "నాచుక్క తల్లి నాగేవుంది దాని వొయిసే వుంటాది." అనుకున్నాడ సిద్దయ్య. అమ్మాయి వచ్చినది మొద సిద్దయ్యకి అస్సలు తీరిక వుండటం లేదు అమ్మాయితో నరసయ్య భార్య బంధువు ఇళ్ళకి సినిమాలకి షికార్లకీ తిరగటంతో సిద్దయ్యకి ఇల్లుచూసుకొనే బాధ్యత వప్పగిం చబడింది, తెల్లవారి నాలుగ్గంటలకె ముఖం కడుగుకొని 'సద్ది'. కట్టుకుని పట్టుకుపోతే రాత్రి పది పన్నెండు గంటలకే తిరిగి ఇంటి ముఖం చూసేవాడు. సిద్దయ్య వచ్చేసరికి చుక్కమ్మ గాఢనిద్రలో వుండేది. తెల్లవారి లేవకుండానే పనికి వెళ్ళి పో యే వా డు

"అమ్మాయి వున్న నాలుగు రోజులూ ఇంటికి వెళ్ళబోకు. మధ్యాహ్నం బోయినం చేద్దువుకాని?" అని అట్టేపెట్టేసేది నరసయ్య భార్య. అమ్మాయి, తల్లీ వెళ్ళివూరంతా తిరిగి వచ్చేదాక అమ్మాయి పాపని సి ద్ద య్య చూడాల్సి వచ్చేది. క్షణానికో డ్రెస్సు వేయ మనేది. సైకిలెక్కి తోయమనేది. చిన్న కారులో కూర్చుని తోయమనేది. బొద్దుగా తెల్లగా చేతివిందుగా వుండేది. అస్తమానూ. బిళ్ళలు బిస్కెట్టులు తింటూవుండేది. ఒక టయిపోతే ఇంకొకటిగా పళ్ళు, పా లూ బిస్కెట్సు తింటం మూలంగానే ఆ పాప బొద్దుగా బలంగా వుంద ను కు నే వా డు. సిద్దయ్య. ఎన్నిరకాల దుస్తులో ఎన్ని రకాల ఆటబొమ్మలో. కార్లు బస్సులు హెలికాప్టర్లు. కళ్ళుత్రిప్పే బొమ్మ. డింగ్ డాంగ్ అంటూ ధ్వనించే బొమ్మ! సిరిగల ఇంటిలో పుట్టటం మనిషికి దేముడిచ్చిన అద్భుతవరం! ఆ పిల్ల ఎంత మంచి పూజ చేసిందో ఇంతటి సి రి గల ఇంటలో పుట్టింది. తనచుక్క తన పేద ఇంటిలో పుట్టింది. తన నిరుపేద జీవితాన్ని సంతోషమయం చేస్తూంది. ఆ పా ప ని ఆడించుతున్నంత సేపు సిద్దయ్యకి "చుక్క" కళ్ళల్లో కదుల్తూవుండేది. ఆపాప పుట్టిన రోజు వచ్చింది. ఇల్లంత రంగు రంగుల బుడగలతో అలంకరించేరు. వూరువూరంతా తరలి వచ్చేరు. విందుభోజనాలు కనువిం దుగా జరిగాయి. మూడుసంవత్సరాల పాపకి ముప్ఫయి బుట్టలసామాన్లు కానుక లు గా వచ్చేయి, సిద్దయ్య అ ఆర్భాటానికి నోరావ లించిచూసేడు. మనిషి పుట్టుక ఇం త ఆనంద ప్రదమయినదా! అనుకున్నాడు. పాపని ఎత్తుకుని ముద్దులాడేడు!

"అదిలేచేసరకయినా ఇంటవుండరాదూ! పిల్లది నాన్న నాన్న అంటూ నన్ను చంపే స్తూంది." అంది రాజమ్మ ఆరోజు-

ఇవ్వాళ అమ్మాయిగారెళ్ళిపోతారంట సాయంతాలం వేగిరం వ చ్చే స్తా ను." అన్నాడు సిద్దయ్య అమ్మాయి పదిరూపాయ లిచ్చింది. పాతఫ్రాక్ ఒకటి ఇచ్చింది. జార్జెటుచీర జాకెటు ఇచ్చింది. నరసయ్య జీతం ఇచ్చేడు. సిద్దయ్య చేతిలో డబ్బు చూసేసరికి మనసు రెక్కలు విప్పుకుంది. బజారుకు వెళ్ళాడు. అమ్మాయిగారి పాప ఫ్రాక్! పుట్టినరోజున తొడిగినలాంటి ఫ్రాక్ కోసం షాపులన్ని గాలించాడు. ఆ పాపది ఫారెన్ సిల్కుతో కుచ్చులు కుచ్చులు పోసి కుట్టిన ఫ్రాక్! అంత మంచి గుడ్డకాపో యినా అమెరికన్ జార్జెటుతో కుట్టిన ఫ్రాక్ ఆమోడలిదే చివరికి దొరికింది. నూటయా భయ్ రూపాయలు, ఆఫ్రాక్! కొనేసాడు. చారలు చారలున్న పెద్దపెద్ద బుడగలు అయి దేసి రూపాయలు పెట్టికొన్నాడు. పె ద్ద పిల్లిబొమ్మ, కీ ఇస్తేనడిచే బస్సు బొమ్మ కొన్నాడు. అరకేజి కోవా బిళ్ళలు తీసుకు న్నాడు అరటి పళ్ళు కొన్నాడు. అతని, మనస్సులోని ఆర్తి కొంచెం సంతృప్తి చెందింది. ఇంటికి వచ్చేడు సిద్దయ్య. చేతిలోని పాకెట్సు అన్ని చూసింది చుక్క.

"నాన్నొచ్చే నాన్నొచ్చే!" అం టూ ఎదురు వెళ్ళి కాళ్ళకి అలుముకు పోయింది. చుక్కని ఎత్తుకుని ముద్దు పెట్టుకున్నాడు. కొత్తగౌను తొడిగేడు. స్వీటు పెట్టాడు. బొమ్మలు బుడగలతో నులక మంచంమీద కూతురుతో ఆడుకుంటూ కూర్చున్నాడు. రాజమ్మ వచ్చింది. 'ఇయ్యన్ని... ఏమిటి!' అంది. ఆశ్చర్యంగా.


"నా కూతురుకు కొన్నాను." అన్నాడు గర్వంగా, హిమాలయం ఎక్కినట్లుంది. "జీత మిచ్చేరా!" అంది ఆ బ గా!

"అయెట్టే కొన్నాను." న న్నా డు సిద్దయ్య.

"షావుకారెంకయ్య అరువు ఈటానికొ ప్పటం లేదు. అరువయి రూపాయలు బకా యిపడ్డాము, సగమేనా తీరుమానం చేయక పోతే ఆడు అరువీయడు "నెలరోజులు బువ్వెట్టాగయ్యా గడిచేది!" జీతమంతా కరు చయినాదా ఇయ్యన్ని ఎల్లాగొచ్చినాయి.

"వూరుకోయే ఎదవసొద! తన్నకూతు రుకి సంతోషం చేయటానికి వీలే లేకపోయే. ఎదవ జనమ? ఈ ఒక్కనెల ఎల్లాగోఅల్లాగ గడుపు కొచ్చుందాము. చూడుదాని ముకం చూడు ఎట్టా మబ్బిడిసన సూర్యునిలా ఎట్టా వెలుగుతుందో చూడు!" సంతోషపడిపో యేడు సిద్దయ్య.

"అది చూస్తూ కూకుండు. కడుపులోకి గెంజినీళ్లెట్టా వొస్తాయో! లేవంగానే పాలు పాలంటాది. పాలోడికి పదిరూపాయిలివ్వాలి ఇంటద్దె రెండునెలలు బకాయిపడ్డాము నువ్వు జీతం డబ్బు తెస్తావని గం పె డా శ తో




వున్నాను. సగం సగం బాకీలు అయినా తీర తయ్యాను కున్నాను ఇట్టాచేసేవేంది! నీకు మతిగాని బోయిందా! " అంది రాజమ్మ బెంగగా.

"రాజీ! నీకు తెల్దే! మనిషికి మమకారం వుంటేసాల్దు! అది చూపెట్టుకోటానికి సత్తా వుండాలి. నేను వంటరిగా నలబయిఏళ్ళు బతికాను. అయిదూ పది ఎవరికి కావాలంటే వాళ్ళకి సదిరాను. నేను వంటిగాడిని. రోజు లెళ్ళక పోతయ్యా! ఒకళ్ళ అపత్తిలో ఆదు కుంటూ వుండేనే బతుక్కు పరమార్థమను కున్నాను. నాకు తోడుదొరికావు. సంసారం అమిరింది. నాకష్టార్జితం ఊరుమ్మ డి ది అయినప్పుడు సిద్ధయ్య సిద్ధుడే అని పొగి డారు. నువ్వుదొరికినాక సంసారం అమరిం చుకున్నాక ఈడికీ ముసలి వాయిసులో బారియ కావాల్సి వొచ్చిందా! అన్నారు చూడు!

"నా అప్పయ్యే(అక్కే) నాకు అన్నది. అంతగా చేయికాలు ఒంగితే నేను లేన్రటా! ఇంకెందుకీ మెదకిడోలు మేళాం! అని ఎట కారించింది! అప్ప!"

"అవును నీవోళ్ళు ఒగ్గియినేరు. నావోళ్ళు చేతులు దులుపేసు కున్నారు. చెం చయ్య అరచేతిలోవెన్న కరిగేసేడు. రెండు గేదలున్నాయి. నాలుగు గొర్రెలున్నాయి. దిమాకుగా బతుకు దామనుకున్నాను. మూణ్నాళ్ళ ముచ్చటయి పోనాది. చేయి ముట్టినాడే చేయి నరికేడు మరికేటి సేయ గలను?

బెమలో పడ్డ బతుకు కుడితిలో పడ్డ ఎలక లాగ కొట్టుకుంటాది. రాజీ నివ్వు నివ్వేమిటో నికరం తెల్సుకోవాలి కష్టం సుఖం అనుబవించాల. నాకు వాయిసులేక పోవచ్చును. ఆస్తులు నేకపోవచ్చును కుటుం బం కావలన్న బెమ వున్నాది. అదే నా బతు కుని నీ బతుకుతో ముడెట్టిసింది. అదే మన జీవనాలకి ఈ చిన్న వెలుగిచ్చినాది ఈ వెలుగు కోసం కొన్ని రోజులు మన డొక్కలు మాడినా ఫరవాలేదు రాజీ అన్నాడు సిద్దయ్య చుక్కని గుండెలకి హత్తుకుంటూ.

నాన్న నాన్న! అంటూనవ్వింది చుక్క.

"ఏదేటో చెప్పుకొస్తావు. తెల్లారి ఈ అప్పున్న వాళ్ళకి ఏం చెప్పమంటావు పావు కారెంకయ్య ఎర్రి మాటకి ప్రాణం గిలార్చు కుపోతున్నది. నీకేం ఉదయం సూరీ డుతో పాటు బైటికి పోతావు చుక్కేళకి ఇంటికి వస్తావు. పేటలోని వాళ్ళు ఎన్నెన్ని రకాల ఊసులు చేబ్తారో నీకు అంతు బట్టదు అంది రాజమ్మ విషాదంగా.

నోరు ఇచ్చింది బొగుమంతుడు దేనికిట! ఊసు లాడుకోటానికే! అళ్ళకి నచ్చినట్లు ఆళ్ళు మాటలాడు కొంటరు మనకు పోయే దేంది వచ్చేదేంది? మురికి కాలువ కడిగే వాడు వాసన అంటే ఎట్టాగ! మనం మను షులని పట్టించు కోకూడదు. మనబతుకు మనది అన్నాడు సిద్దయ్య.

"నీకున్నంత గ్నానం నాకు లేదయ్య ఎవరన్నా ఏదన్న అంటే మనుస్సు గిజగిజ లాడతాది. అన్నం నీళ్ళు సయించవు గుండె గుబులు అయిపోతాది ఏం జనమ అనిపిం చుతాది!"

మీ ఆడోళ్ళింతేలే !బువ్వ వండు మనం పండుగ జేసికొందాం. ఇవ్వాళ మనకి అన్ని అమరినాయి చక్కంగ ఉండు? రేపటి దిగులు నీ కెందుకు నేనున్నాగా! అన్నాడు సిద్దయ్య.

అడుగు బొడుగు బియ్యంతో అన్నం వండింది రాజమ్మ. కోవా బిళ్ళలతో అరటి పళ్ళతో తృప్తిగా భోజనాలు చేసారు రాజమ్మ పొంత కుండలోని వేడి వేడి నీళ్ళు వంటి మీద పోసుకుని. అమ్మాయి గారిచ్చిన చీర రవిక తొడుక్కుంది. సిలుకు చీర వంటి మీద మెత్తగా చుట్టుకుంటుంటే మే ఘాల మీద తేలి పోతున్నంత హాయిగా వుంది రాజమ్మకి గోనెపట్టా మీద పాత జంబు కానాగుడ్డ పరిచింది. చుక్కమ్మని పడుకోబెట్టింది. ఇరు వైపులా ఇద్దరూ చెరివక చేయీ 'చుక్కమ్మ మీద వేసారు. ఇద్దరి చేతులూ చుక్క వీపుని నిమిరాయి చాలా సుఖంగా నిద్రలోకి జారేరు. వాళ్ళ దైనందిన ఆర్థిక బాధలు అన్ని మర్చి పోయినారు. తను తండ్రి. తనకి ఒకకూతు రున్నాది. తను భర్త. తనకి ఒక భార్య వున్నాది. అనే తృప్తి సిద్దయకి మనస్సు నిండా తేనె నిండింది. రేపెలాగ అనే చింత అతన్ని మనస్సు నించి దూరంగా దూర దూ రంగా తేలేసింది! ఏ ఆరాటమూ అతని మనస్సుని ఆవహించ లేదు. ఏపోరాటమూ ఆతన్ని పరాజితుడ్ని చేయదు. సిద్దయ్య నిజంగా రస సిద్ధుడే అయినాడు ఆరాత్రి!